

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**పాల్గొన్నజిల్లా అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రెయినీ కలెక్టర్ సలోని చాబ్ర, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్**

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:**

మున్సిపల్ కార్యాలయం లో అధికారిక బతుకమ్మ సంబురాలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రెయినీ కలెక్టర్ సలోని చాబ్ర హాజరయ్యారు. మహిళ ఉద్యోగులు, సిబ్బంది రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. వాటికి అధికారులు ప్రత్యేక పూజలు చేసి వేడుకలు ప్రారం భించారు. బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృ త్యం చేస్తూ సందడి చేశారు. అందంగా బతుకమ్మల ను అలంకరించిన పలువురు మహిళ ఉద్యోగులు, సిబ్బందికి జ్ఞాపిక అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, మున్సిపల్ కమిష నర్ సీవీఎన్ రాజు, మెప్మా డీఎంసీ శ్రీనివాస్, మెప్మా సిబ్బంది భాగ్యలక్ష్మి, తమ్ముల గంగన్న, పండరి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు





## రిమ్స్ లో ..

బతుకమ్మ వేడుకలను ఆదిలాబాద్ రిమ్స్ లో గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.నర్సింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలను రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ పాల్గొని బతుకమ్మకు పూజలు చేసి ప్రారంభించారు.నర్సింగ్ సిబ్బంది,విద్యార్థులు బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.డైరెక్టర్ సైతం వారితో కలిసి ఉత్సాహంగా డాన్స్ చేశారు.



# పేదల ఆకలి.. తీర్చడంలోనే ఆనందం

**న్యూ రెయిన్ బో సంస్థ అధ్యక్షుడు**
**కొమ్ము రాము**

- పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ..
- మూగజీవాలకు పశు గ్రాసం అందజేత..

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:**

పేదల ఆకలి తీర్చడంలోనే ఆనందం ఉందని..వారి కళ్ళల్లో వచ్చే సంతోషం వెలకట్టలేనిదని న్యూ రెయిన్ బో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కొమ్ము రాము అన్నారు.ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక్ చౌక్,పంజాబ్ చౌక్,తిరుపెల్లి,గణేష్ మందిర్ పరిసర ప్రాంతాల్లో నిరుపేదలకు,వికలాంగులకు ఆహార పొట్లాలను అందించి వారి ఆకలి తీర్చారు. అదేవిధంగా పశువుల కోసం గ్రాసం అందించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కే.భగవాండ్లు, టి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీని కలిసి.. సన్మానించి



**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:**

ఇటీవల తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ జిల్లా అధ్యక్షుడు సాజీద్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సంజీవ రెడ్డి లు గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలను నివారించడం,భూ కబ్జాదారుల భరతం పట్టడంతో పాటు పండగలను ప్రశాంతంగా నిర్వహించడంలో కృషి చేయడం అభినందనీయమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ అంబకంటి అశోక్,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, మోహిద్, వసిమ్, ఇమ్రాన్ మునీర్,రసూల్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ నుండి గ్రూప్ 1 అధికారిగా..



- గ్రూప్ 1 ఫలితాల్లో యువకుడి ప్రతిభ..
- నాలుగు ఉద్యోగాలు సాధించిన శశిధర్..

ప్రస్తుత పరిస్థితుల్లో ఒక జాబ్ కొట్టడమే ఎక్కువ.. అలాంటిది ఉద్యోగం చేస్తూ గ్రూప్ 1 సాధించడం అంటే అభినందించాల్సిన విషయమే..ఎవరైనా ఒక ఉద్యోగం వస్తే దాంతో సరిపోతుందని.. విశ్రాంతి తీసుకుంటారు.కానీ ఓ యువకుడు తన లక్ష్యాన్ని అనుకుని ఉద్యోగం చేస్తూనే లక్ష్యాన్ని చేరుకున్నాడు..

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:**

వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన సరసన్ శశిధర్ రెడ్డి తాజాగా విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు.ఈ మేరకు గ్రూప్ వన్ ఉద్యోగం సాధించారు.చిన్ననాటి నుండి కష్టపడి చదివారు.గతంలో ఫైర్ కానిస్టేబుల్,గ్రూప్ ఫోర్,ఎక్సైజ్ కానిస్టేబుల్ గా పనిచేసిన ఆయన..ఇప్పుడు అసిస్టెంట్ ట్రెజరర్ ఆఫీసర్ గా మల్టీ జోన్ వన్ కు ఎంపికయ్యారు.ఆయన విజయం పట్ల పలువురి నుండి ప్రశంసలు అందుకుంటున్నారు.కుటుంబీకుల ప్రోత్సాహంతోనే ఈ ఉద్యోగం సాధించినట్లు శశిధర్ చెప్పుకొచ్చారు.



తండ్రి జ్ఞాపకార్థం..

# పేదలకు అన్నదానం

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:**

ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో స్మైల్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదాత అడ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. తన తండ్రి స్వర్గీయ భూమన్న జ్ఞాపకార్థం పేదలు,నిస్సాహాయులకు అన్నదానం చేసినట్లు పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేమ శ్రీకాంత్,భూరె సురేష్,సాయి గౌడ్,రామకృష్ణ, రాహుల్,దత్తు, బంటి,అక్షయ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశవాణిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:**

స్వచ్ఛత హీసేవ-2025 కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ లోని ఆకాశవాణి కేంద్రంలో శ్రమదానం చేపట్టి పరిసరాలను శుభ్రపరిచారు. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం డిప్యూటి డైరెక్టర్ ఆదేశాల మేరకు ఏక్ దిన్ ఏక్ గంటా ఏక్ సాథ్ నినాదంతో కార్యాలయ అధికారులు, సిబ్బంది కలిసి శ్రమదానం చేశారు.అనవసరమైన మొక్కలను తొలగించారు. పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ముఖ్య కార్యక్రమాధికారి కె. రామేశ్వర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి ఈ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు మొదలయ్యాయి. అక్టోబర్ రెండవ తేదీ వరకు కొనసాగుతాయని అన్నారు. ఇందులో భాగంగానే ఒక్క రోజు ఒక్క గంట అందరు కలిసి



అనే నినాదం సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిడాం శశికాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి



- తలమడుగులో ఆదివాసుల ఆందోళన

**శెనార్తి మీడియా, తలమడుగు :** లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు గణేష్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో రాయిసెంటర్ పరిధిలోని ఆదివాసీ తొమ్మిది తెగలతోపాటు తుడుందెబ్బ, ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి గ్రామంలో పలు విధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తహసీల్దార్ రాజమోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుడు%శీ% దెబ్బ సంఘం నాయకులు మాట్లాడుతూ లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఆందోళన చేపడుతునే ఉంటామన్నారు. సుప్రీం కోర్టు కోరిన నివేదిక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపించి ఆదివాసుల పక్షాన నిలబడాలన్నారు. అక్రమంగా వలస వచ్చి నివాసిస్తున్న లంబాడిలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుడదని డిమాండ్ చేశారు. లేని ఫక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వలస వచ్చిన లంబాడీలకు కుల ధృవీకరణ పత్రాలు ఇస్తే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు... జోరు వాన కురిసినప్పటికీ వర్షంలో సైతం ర్యాలీ చేపట్టారు.. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్, ఆదివాసి సంఘం నాయకులు బాపురావు, పెందుర్ పుష్పరాణి, గొడం రేణుకబాయి, ఉయిక ఇంద్రబాయి, కుమ్ర జ్ఞానేశ్వర్, పోచ్చన్న, బుజంగ్ రావు, సిడాం మాధవ్, ఆత్రం భరత్, పటేళ్లు, మహాజన్ లు పాల్గొన్నారు.